గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సురేష్ కుమార్ కైత్

అప్పీలు సూట్ నెంబరు.632/2016

తీర్పు:-

ఇరు కక్షిదారుల విద్యావంతులైన న్యాయవాదుల, స్వీకరణ దశలో, ఈ వ్యాజ్యమును విని, పరిష్కరించవలెనను నివేదనపై ఈ అప్పీలు వినుటకు మరియు పరిష్కరించుటకు తీసుకొనబడినది.

అదనపు జిల్లా న్యాయమూర్తి, కొవ్వూరు,పశ్చిమ గోదావరి జిల్లా, 02-06-2014న ఓ.ఎస్.నెం.17/2011లో, దావా ఖర్చుల కొరకు ప్రతివాదులు రూ.2,35,930/-లు చెల్లించవలెననిను డిక్రీ మరియు తీర్పులకు వ్యతిరేకముగా ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

అప్పీలులో లేవనెత్తబడిన కారణములు ఏమనగా, అప్పీలుదారుడు- రెండవ ప్రతివాదిపై, దావా ఖర్చులు ప్రధానము చేయుటలో విచారణ కోర్టు తప్పిదము చేసిందనియు, ఇతర ఉపశమనములతో పాటుగా ఖర్చులకు సంబంధించి, ఎ ప్రతివాదులకు ఖర్చులు విధించబడిన వనునది డిక్రీలో స్పష్టపరచి ఉండవల్సియుండేడిది. దావా-షెడ్యూల్ ఆస్తికి హక్కు, హక్కు మూలము లేక స్వాధీనము పై, అప్పీలుదారునికివ్యతిరేకంగా, విచారణ కోర్టు ఏ నివేదిక కూడా ఇవ్వలేదు.

ప్రతివాదుల విద్యావంతులైన న్యాయవాది, అప్పీలును వ్యతిరేకించుచూ,

అప్పీలుదారుడు- రెండవ ప్రతివాది దావాను ఎదుర్కొనెననియు, మరియు మొదటి ప్రతివాది దాఖలు చేసిన వ్రాత పూర్వక వాంగ్మూలమును అనుసరించెననియు నివేదించెను.

తాను 28 సంవత్సరములు భూమిని సాగుచేసెననునది అప్పీలుదారునిచే అంగీకరించబడినది. డిక్రీ జారీయైన సమయంలో, అప్పీలుదారుడు ఆస్తి యొక్క స్వాధీనంలో లేనప్పటికీ, ప్రతివాదులు నెంబరులు.1,3 నుండి 5 హోదాలో ఏమైనప్పటికి, రెండవ ప్రతివాది-అప్పీలు దారునితో పాటు ప్రతివాదులు నెంబరులు.1,3 నుండి 5లు, దావా ఖర్చుల నిమిత్తం రూ.2,35,930/-లు చెల్లించవలెనని ఆదేశించబడినారు.

విద్యావంతులైన ఇరు పక్షములకు చెందిన, న్యాయవాదులను వినినాము మరియు రికార్డులోని సాక్ష్య పత్రములు పరిశీలించబడినది

తేదీ.02-06-2014 డిక్రీ ద్వారా విచారణ కోర్టు ఈ క్రింది ఆదేశముల నిచ్చినది:

1) దావా షెడ్యూల్ ఆస్తిలలోని అంశము నెంబరులు 1 మరియు 2ల మీద మిగిలిన హక్కుల పై మొదటి వాది యొక్క హక్కులను దావాలో ఇందు మూలముగా మరియు దావా షెడ్యూల్ లోని అంశములు నెం.లు.3 మరియు 4లపై రెండవ వాది యొక్క సంపూర్ణ హక్కు మరియు దావా షెడ్యూల్లోని అంశము నెం.5పై మూడవ వాది యొక్క సంపూర్ణ హక్కు వాది పక్షములో ఖర్చులతో, డిక్రీ ఇవ్వబడినది.

2) ఈ తీర్పు తేది నుండి, ఒక నెలలోపుగా, ప్రతివాదులు నెం.లు1,3 నుండి 5లు, దావా షెడ్యూల్ ఆస్తులలోని అంశములు 3 నుండి 5 లు యొక్క స్వాధీనమును దావా దారులు 2 మరియు 3లకు అందచేయుటకు ఇందు మూలంగా

ఆదేశించబడినారు, విఫలమైన పక్షంలో, దావాదారులు 2 మరియు 3లు కోర్టు చర్యలు ద్వారా స్వాధీనతను పొందవచ్చును;

3) దావా వేసిన తేది నుండి దావా షెడ్యూల్ ఆస్తులలోని అంశములు 3 నుండి 5లపై స్వాధీనత అందచేయు వరకు ప్రతివాదులు 1 మరియు 3 నుండి 5ల నుండి,కు దావా దారులు 2 మరియు 3లు దానికనుగుణంగా, చేపట్టబడవల్సియున్న ప్రత్యేక దర్యాప్తు ద్వారా, రాబోవు లబ్ధికి ఇందు మూలంగా అర్హులు;

కానీ, 4వ ఆదేశములో, దావా వ్యయం నిమిత్తం ప్రతివాదులు రూ.2,35,930/- చెల్లించవల్సియుండునని కూడా, విచారణ కోర్టు పరిశీలించినది.

పైన చెప్పబడిన మూడు ఆదేశములను ఫలితము నాల్గవ ఆదేశము.అందువలన, 1 మరియు 3 నుండి 5 ప్రతివాదుల హోదా ననుసరించి నాల్గవ ఆదేశములను చదువవల్సియుండును.

అంతే కాక, అప్పీలుదారు- రెండవ ప్రతివాది కూడా దావాను ఎదుర్కొనుటను బట్టి, ఆయన కూడా, ఇతర ప్రతివాదులతో పాటుగా ఖర్చులు చెల్లించవలెనని సవాలు చేయబడిన తీర్పు/డిక్రీలలో ఎక్కడా పేర్కొనబడలేదు.

పైన పేర్కొన్న దృష్ట్యా, స్వీకరణ దశలోనే అప్పీలు సూట్ అనుకూలంగా పరిష్కరించబడినది.విచారణ కోర్టు యొక్క 02-06-2014 డిక్రీ ననుసరించి, రెండవ అప్పీలుదారునికి వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు ఇందు మూలంగా రద్దు చేయబడినది.ఖర్చుల గురించి ఏ ఉత్తర్వు లేదు.

అప్పీలు పరిష్కరించబడిన ఫలితంగా, ఏవైనా ఇతర పిటిషన్లు

పెండింగులో ఉంటే అవి నిష్ఫలమైనవిగా కొట్టివేయబడినది.

-------------------

న్యాయమూర్తి సురేష్ కుమార్ కైత్

30.06.2016